నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 01 ఏప్రిల్ 2024 | పేజీలు 8





## స్థానికేతరులను ఓడిద్దాం..

# స్థానికులను గెలిపిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

- జగన్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయం
- ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఎన్నికల టీడీపీ కార్యాలయం ప్రారంభం
- మరోసారి తెరకెక్కిన స్థానికేతరుల అంశం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్థానికేతరులు, స్థానికులు అనే అంశం గిరాగిరా తిరుగుతున్నది. స్థానికేతరులను ఓడిద్దామని..స్థానికులను గెలిపిద్దామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్థానికేతరుల అనే మిగతా 2లో

## నేతల నిర్లక్ష్యమే

# నగరానికి జలగండం

- జలాశయంలో అడుగంటిన నీటి నిల్వలు
- నేటి నుండి రోజు విడిచి రోజు నీటి సరఫరా




నగర పాలక సంస్థ కార్యాలయం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర ప్రజలు రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర నీటి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2019 లో కూడా సుంకేసుల జలాశయంలో నీరు అడుగంటిపోవడంతో గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌కు నీటిని తరలించి అక్కడి నుంచి అశోక్‌నగర్‌లోని పంప్ హౌస్‌కు తరలించి వాటి ద్వారా నగర ప్రజలకు నీటిని సరఫరా చేశారు. ఆ సంవత్సరంలోనే వైకాపా ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది. ఆ సమయంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల్లో నీరు అడుగంటిపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. ఆ ఏడాది ఆగస్టులో మంచి వర్షాలు కురవడంతో ప్రజలకు నీటి సమస్య తప్పింది. 2004లో అప్పటి జనాభాకు అనుగుణంగా సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌ను నిర్మాణం చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వాటి గురించి ఆలోచించడం మానేశాయి. మిగతా 6లో



- రాయలసీమ ద్రోహి జగన్
- చిన్నాన్నను చంపిన వ్యక్తికి ఎంపీ సీటు
- టీడీపీ డిఎన్‌ఏనే బీసీ
- అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను ఆదుకుంటా
- సూపర్ సిక్స్‌తో ఇంటింటా సంక్షేమం
- కరువు జిల్లా కర్నూలులో ప్రాజెక్టులను నిర్మించి తీరుతా
- రద్దుల ప్రభుత్వం వద్దు.. రాష్ట్రాన్ని డ్రైవర్‌లా పాలిస్తా
- ఎమ్మిగనూరు ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు

## జగన్‌రెడ్డిని ఓడించేందుకు

# 'మేము సిద్ధం'



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** సిద్ధం..సిద్ధం.. సిద్ధమా అంటూ మీముందుకు వస్తున్న సైకో జగన్‌రెడ్డిని ఒక్క ఓటు కూడా వేయకుండా సాగనంపేందుకు మేము సిద్ధంగా ఉన్నామంటూ 5కోట్ల ఆంధ్రులు.. ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు.. చినాన్నను చంపిన అవినాష్‌రెడ్డికి ఎంపీ సీటు ఇచ్చిన జగన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు మరోసారి అధికారం ఇవ్వబోమని సాంకేతాలు ఇస్తున్నారు. ముందువున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించి అధికారాన్ని చేపట్టడం ఖాయమంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు మిగతా 2లో

## కర్నూలుకు త్రాగునీటి సమస్య

# లేకుండా చేస్తా..టీజీ. భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగర ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ హామీ ఇచ్చారు. కర్నూలు నగరంలో టీజీ భరత్ మూడో విడత సైకిల్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి వస్తుందని తెలిసినా ఈ పాలకులకు ముందస్తు జాగ్రత్తగా తీసుకోవడం మిగతా 7లో



సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# శ్రీశైల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ



6లో

క్యూ లైన్‌లలో బారులు తీరిన భక్తులు

# ధైర్యం ఉంటే ప్రజల్లోకి రా..

వార్త 8లో

## మండుటెండల్లో

# చంద్ర ప్రభం'జనం'

వార్త 2లో

## పెన్షన్‌దారులు ప్రతిపక్షాలకు

# రిటర్న్ గిఫ్ట్ ఇస్తారు

- కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.ఎం.డి ఇంతియాజ్



మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి. ఇంతియాజ్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతిపక్షాలు పెన్షన్‌దారులు ఇబ్బంది పడేలా కుట్రలు చేశాయని, ఇందుకు నిదర్శనం ఈ ఎన్నికల్లో వాలంటీర్లువిధులు కొనసాగించకూడదని అమలు చేయడం బాధకరమని కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిగతా 2లో

# జగన్‌రెడ్డిని ఓడించేందుకు 'మేము సిద్ధం'

(మొదటి పేజీ తరువాయి)

నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో ఆదివారం తేరుబజారులో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక రత్నాలు పండాల్సిన రాయలసీమను రాళ్ల పాలు చేశారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేక రైతన్నను కరువు కొరల్లో నిలిపారన్నారు. కనీసం తాగే నీళ్లు కూడా కరువు అయ్యాయన్నారు. రైతులను వలస కూలీగా మార్చారన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నరోజుల్లోనే గురు రాఘవేంద్ర అందించామన్నారు. నేడు ఆప్రాజెక్టులు సాగునీరు అందించక వెలవెలబోతున్నాయన్నారు. అధికారంలోకి రాగానే వేధావతి, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. రైతన్నలకు ఏడాది రూ. 20 వేలు అందిస్తామన్నారు. ఆర్డీఎస్ కుడికాల్వతో పశ్చిమ ప్రాంత రైతులను ఆదుకుంటామన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన ఘనత తమదే అంటూ రానున్న రోజుల్లో తల్లికి వందనంతో విద్యను ప్రోత్సహించి కుటుంబంలో నాలుగురుదాక విద్యార్థులకు ఒకొక్కరికి రూ. 15 వేలు అమ్మల ఖాతాల్లో వేస్తామన్నారు. దీపం పథకంతో మూడు ఉచిత గ్యాస్ సిలండర్లను అందిస్తామన్నారు. తానే డ్రైవర్‌గా ఉంటూ ఆడ పడుచులను ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తామన్నారు. యువత మేడుకోండి, అధికారంలోకి వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు అందించి, మెగా డిఎస్సీని పెడుతామన్నారు. ఉద్యోగం వచ్చే వరకు రూ. 3 వేల భృతి అందిస్తామని, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ. 1500 ప్రకారం ఇంట్లో నలుగురి ఖాతాల్లో ప్రతినెల సోమ్ము జమ చేస్తామన్నారు. బిసీలకు 50 ఏళ్లకే రూ. 4 వేలు ఫించన్ వారితో పాటు అందరికీ పెన్షన్ 4వేలు అందిస్తామన్నారు. మైనార్టీలకు, దళితులకు, బిసీ వర్గాలకు అన్ని విధాలుగా ఆదుకుంటూ ముందుకు పోతామన్నారు. రూ.5 కే అన్నంపెడితే జగన్‌రెడ్డి జీర్ణించుకోలేక పోయారన్నారు. పేదల ఆకలి తీరితే ఆయనకు కడుపు మంటా అని ఎద్దేవా చేశారు. గతం పాలన మాదిరిగానే అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తామని మాట ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీలు తెలుగుదేశం డిఎన్‌ఏలో ఉంటారన్నారు. ఎమ్మిగనూరు చేనేతలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం కేటాయించిన స్థలంలో జగన్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడే నే చేనేతల పరిశ్రమ ఏర్పడుతుందన్నారు. చేనేతలకు హ్యాండ్‌లూమ్‌కు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. బుడగ జంగాలను ఎస్టీలోకి చేరిస్తామని, చేతివృత్తుల వారికి ఆదునికంగా వస్తున్న యంత్రాలను ఆదరణ పథకం కింద అందిస్తామన్నారు. మద్యపాన నిషేదిస్తామన్న జగన్ మాటతప్పి కల్తీ మద్యం అమ్మించారని ధ్వజమెత్తారు. భాజాపాతో తాత్కాలిక పోత్తు అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్న సైకో టీంను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.







**రాంపురం రెడ్డి సోదరులు సామంత రాజులను ఓడించారా..! :** కర్నూలు- అనంతపురం జిల్లాలో మూడు స్థానాల్లో ఎన్నికల బరిలో ఉంటున్న రాంపురం రెడ్డి సోదరులు ఏమైనా సామంత రాజులను ఓడించారా అంటూ చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. బాలనాగిరెడ్డి ఇసుక వ్యాపారంతో పాటు దేవుని సోమ్మును మింగేశారని ఆరోపించారు. ఎక్కడి నుంచో వలస వచ్చిన ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థి సాయి ప్రసాద్‌రెడ్డి, గుంతకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరామిరెడ్డిలు నియోజకవర్గాల్లో వారి అబ్బా సొత్తు అనట్లు పంచుకున్నారని దుయ్యబట్టారు. 1983లో వాళ్ల నాన్న టీడీపీ అభ్యర్థి అని గుర్తు చేశారు.

**ఎమ్మెల్యేలపై ధ్వజం :**

పత్తికొండ ఎమ్మెల్యే కంగాతి శ్రీదేవి పత్తికొండ నియోజకవర్గాన్నే మింగేసిందని ఆరోపించారు. ఎమ్మిగనూరులో రౌడీ రాజ్యం నడిసిందన్నారు. బుట్టా రేణుక 2014 ఎన్నికల్లో ఎన్నికల ఆఫిడవిట్‌లో రూ. 250 కోట్ల ఆస్తి చూపించిందని, అలాంటి వారిని పేదరాలు అంటూ పరిచయం చేయడం విడ్డూరం అన్నారు. బి.వై రామయ్య కూడా పేదవాడు అనడం హాస్యస్పందం అన్నారు. ఎమ్మిగనూరు రాజకీయాల్లో శవరాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. నవరత్నాలు కేవలం 9 అయితే అలాంటి 100 పథకాలు అందించిన ఘనత టీడీపీదేనన్నారు. గోదావరి-కృష్ణా జలాలను రామలసీమకు తరలించి రత్నాల సీమగా మారుస్తామన్నారు. అయితే సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని కార్యకర్తలను జోష్ నింపే పాటలను పెట్టి ఎన్నికల ప్రచార రథంపై చంద్రబాబు చిందులు వేయడం కొసమెరుపు.

**బి.వి, సోమప్ప కుటుంబాలతోనే అభివృద్ధి :**

ఎమ్మిగనూ రు అభివృద్ధి జరిగిందంటే అది మాచాని సోమప్ప, బి.వి మోహన్ రెడ్డిల కుటుంబాల వల్లేనని, అలాంటి కుటుంబా లకు అండగా వుంటూ ఇక్కడి నుండి బి.వి మోహన్‌రెడ్డి తనయుడు జయనాగేశ్వరరెడ్డిని గెలిపించి పంపాలన్నారు. మాచాని సోమప్ప కుటుంబం నుండి మాచాని సోమనాథ్‌తో కలిసి బి.వి అభివృద్ధికి పరుగులు ఎత్తిస్తారన్నారు. ఇందుకు తన సహకారం సంపూర్ణంగా వుంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.టి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమి శెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే అభ్యర్థులు మంత్రాలయం వాల్మీకి రాఘవేంద్రరెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, ఆదోని బీజేపీ అభ్యర్థి పార్థసారధి,పత్తికొండ అభ్యర్థి కె.యి శ్యాంబాబు,ఆదోని టీడీపీ ఇంఛార్జీ మీనాక్షి నాయుడు,కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి,ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభ్రగౌడ్,ఎం.పి డాక్టర్ సంజీవ్‌కుమార్,నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాచాని సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికేతరులను ఓడిద్దాం..స్థానికులను గెలిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)



డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయాన్ని పూజ చేసి ప్రారంభిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

అంశాన్ని తీసుకుని వచ్చారు. ఆదివారం పట్టణంలోని డేనియల్‌పురం ప్రాంతంలో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ ఆర్‌ఐసీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియా సమావేశంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో 30ఏళ్లు వెనక్కు వెళ్లిందని రాజధాని లేని రాష్ట్రంగా నిలిపారని ఆరోపించారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని ఈ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం కూలిపోతోందని, దేశంలో రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కాబోతున్నారని నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ బైరెడ్డి శబరి, 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. ఈ ఐదేళ్లు జగన్ అడ్డగోలుగా రాష్ట్ర సంపదను దోచుకుని విదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నారని బైరెడ్డి అన్నారు. స్థానికేతర అసెంబ్లీ వైసీపీ అభ్యర్థులను ఓడిద్దామని..రాజకీయ విలువలు పాటించకుండా డబ్బు అహంకారంతో శిల్పా కుటుంబం శిల్పా పొల్పా అంటూ విర్రవీగుతున్నారని శిల్పా పొల్పాకు నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గ ప్రజలే అడ్డుకట్ట వేయబోతున్నారన్నారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఐదేళ్లు ప్రజల సమస్యలు విస్మరించి ధనార్జనే ధ్యేయంగా ఉంటూ ప్రజలకు ఎంపి ఎవరు అంటే తెలియకుండా ఉన్నారని మళ్లీ ఆయనే ఎంపీగా పోటీ చేస్తున్నాడని నంద్యాల జిల్లా ప్రజలు పోచాను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని బైరెడ్డి అన్నారు. సంగమేశ్వరం వద్ద తీగల వంతెన వద్దని ఉద్యమించినా తన మాటను ఎవరూ ఖాతరు చేయలేదని మీరైనా తీగల వంతెన వద్దని బ్యారెజ్ కం బ్రిడ్జిని సాధిస్తే 60టీఎంసీల నీరు మిగులుతుంద ని దానిని సాధించాల్సిన బాధ్యత టీడీపీ నేతలపై ఉందన్నారు. రాయలసీమ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కూతురు డాక్టర్ బైరెడ్డి శబరిని ఎంపీగా, నంద్యాలలో ఎన్‌ఎండి ఫరూక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఏవీ సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తాతిరెడ్డి తులసిరెడ్డి, ఏవీ ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శివనాగిరెడ్డి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బైరెడ్డి సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. నంద్యాల, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి బైరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పెన్షన్‌దారులు ప్రతిపక్షాలకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారు

(మొదటి పేజీ తరువాయి)

ఎఎండి.ఇంతియాజ్ అన్నారు. ఆదివారం నగరంలోని కొత్తపేటలో తన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ల విధులు నిర్వర్తించకపోవడం వల్ల పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాలను ఓడిస్తారన్న భయంతో ఎన్నికల సంఘం ద్వారా వాలంటీర్ విధులను నిలిపివేయడం జరిగిందన్నారు. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న ప్రతిపక్షాలకు పెన్షన్‌దారులు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండుటెండల్లో చంద్ర ప్రభం'జనం'

- చంద్రబాబు ప్రజాగళం గ్రాండ్ సక్సెస్
- సత్తా చాటిన మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



చంద్రబాబు సభకు జన నీరా'జనం'

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఉదయం 9 గంటలకే మండుతున్న ఎండలు. భానుడు మాత్రంభగభగమంటున్నా..టిడిపి అధినేత చంద్రబాబు క్రేజ్ ఏమాత్రం తగ్గలేదనిపిస్తోంది. ఎన్డీఏ (టిడిపి, జనసేన, బిజెపి పార్టీల)కూటమి తరపున ఆదివారం ఎమ్మిగనూరులో జరిగిన ప్రజాగళం సభలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించడమే అందుకు నిదర్శనం. చంద్రబాబు రావడం నిర్ణీత సమయంకన్నా ఆలస్యమైనా ప్రజలు ఎంతో ఓపిక చూపారు. చంద్రబాబు రాకతో ఎమ్మిగనూరు పట్టణం ఉదయం 11 గంటలకే జనసంద్రమైంది. ఓ పక్కన సూర్యుడు నిప్పులు జిమ్ముతున్నా లెక్కచేయకుండా తమ అభిమాన నాయకుడు చంద్రబాబు కోసం రోడ్లకు ఇరువైపులా మహిళలు, రైతులు, యువత, కార్యకర్తలు కేరింతలు కొడుతూ గంటలకు కొద్దీ ఎండలో నిలబడి ఎదురు చూశారు. మధ్యాహ్నం 12గంటల 10 నిముషాల ప్రాంతంలో ఎమ్మిగనూరుకి చేరుకున్న చంద్రబాబుకు ప్రముఖులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అప్పటికే వేలాదిమందితో సోమప్ప సర్కిల్, ట్యాంక్ బండ్‌రోడ్,లక్ష్మీపేట, తేరుబజార్ వీధులు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకున్నారు. టిడిపి పార్టీపైనా, బీవీ జయనాగేశ్వరరెడ్డిపైనా అభిమానంతో చంద్రబాబు సభకు ఎమ్మిగనూరు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అంతేకాకుండా ప్రజాగళం యాత్రను గ్రాండ్ సక్సెస్ చేయడంతో బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎమ్మిగనూరులో తన సత్తా చాటుకున్నట్లయ్యింది. దీంతో ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీలో జోష్‌ని పెంచింది.

## ముస్లిం సోదరులకు బుగ్గన అర్జున్‌రెడ్డి ఇఫ్తార్ విందు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు వైకాపా నియోజకవర్గ యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి ప్యాపిలి ముస్లిం సోదరులకు ఆదివారం స్థానిక జామియా మజీద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందును బుగ్గన అర్జున్‌రెడ్డి స్వయంగా ముస్లిం సోదరులకు వడ్డించారు. జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ఉపసర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, సింగిల్ విండ్ అధ్యక్షులు బోరెడ్డి రాము, వైకాపా నాయకులు రాజా మురళీకృష్ణ, బోరెడ్డి కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మస్తనాఖాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రజలపై పగపట్టాడు

**- పింఛన్ పంపిణీల్లో అవ్వతాతలకు తప్పని కష్టాలు**

**- పింఛన్‌ల పంపిణీకి వాలంటీర్లు దూరం**



ప్రచారం చేస్తున్న వైకాపా నాయకులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలపై పగడపట్టడంతో ఫెన్షన్‌ల పంపిణీ వాలంటీర్లు ద్వారా బంద్ చేశారని వైకాపా నాయకులు మురళీరెడ్డి అన్నారు. ఆదివారం కామన్‌దొడ్డి, కందుకూరు, కడదొడ్డి గ్రామాలలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు ఫించన్‌లు వాలంటీర్లు 1వ తేదీన పంపిణీచేయడం జరుగుతూనే ఉండేది. అయితే ఏప్రిల్ నెలలో వాలంటీర్లు ద్వారా పంపిణీచేయాల్సిన ఫించన్‌లను చంద్రబాబు నాయుడు ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఫించన్ పంపిణీ ఎలక్షన్ కమీషన్ బంద్ చేసిందన్నారు. దీనితో ఫించన్ దారులు ఫించన్ కొరకు కష్టాలు పడక తప్పవన్నారు. ప్రజలపై పగపట్టిన చంద్రబాబు నాయుడును ఓడించి ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి జగన్‌మోహన్‌రెడ్డిని, బాలనాగరెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బెట్టన్నగౌడు, లవకుశ ఈరన్న, శ్రీనివాసరెడ్డి, బుల్లి నరసింహులు, హొళగుంద కోసిగయ్య, జగదీష్‌స్వామి, భీమరెడ్డి, మహదేవ, అమరేష్, కె.యి. నరసింహగౌడు, కాంట్రాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

# బేతంచెర్ల సిహెచ్‌సిలో నవజాత శిశువుల మరణ మృదంగం

**- పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ: సీపీఐ**

**- మార్చిలో ఇద్దరు నవజాత శిశువులు మృతి**



ఆస్పత్రి ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్** : బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) లో ఆదివారం ప్రసవ సమయంలో నవజాత మగ శిశువు మృతి చెందాడని విషయం తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎల్లకృష్ణలు మాట్లాడుతూ మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ ప్రసవం నిమిత్తం సుమారు మూడు రోజుల కిందట బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో చేరడం జరిగిందని, స్థానిక డాక్టర్ల నిర్లక్ష్యం కారణం వల్ల మగ శిశవు మరణించడం దురదృష్టకరమని ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో 13 మార్చి 2024న శిశువు మృతి చెందిన ఘటన మరువకముందే మరల ఆదివారం మగ శిశువు మృతి చెందడం దారుణమని అన్నారు. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు ఆరోగ్యం కోసం వైద్యశాలకు వస్తే పట్టించుకునే నాధుడే లేదని వాపోయారు. ఆర్థికమంత్రి బుగ్గన రూ.వేల కోటతో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పే మంత్రి దృష్టి లో పేద,బడుగు బలహీన, వర్గాల ప్రజల ప్రాణాలకు విలువ లేదా అని అన్నారు. మార్చి 13న జరిగిన శిశువు మృతి ప్రజాప్రతి నిధులు అధికారులు స్పందించి ఉంటే ఈరోజు ఈ మరణం సంభ వించేది కాదని అన్నారు. శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో జరుగు తున్న శిశు మరణాలపై కమిటీ వేసి పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాం డ్ చేశారు. వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు ప్రైవేట్ క్లినిక్ లు పెట్టుకొని రోగులను దోపిడి చేస్తూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల శ్రద్ధ చూపడం లేదని అన్నారు. స్పందించిన స్థానిక సీపీఐ నాయకులపై డాక్టర్ చరణ్ రాజ్ దురుసుగా ప్రవర్తించి నోటికి వచ్చినట్లు అసభ్య పదజాలంతో దూషించడం దారుణమని అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తక్షణమే డాక్టర్ చరణ్ రాజు పై క్రిమినల్ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయం వద్ద
# పేరుకుపోయిన చెత్తచెదారం

**- పట్టించుకోని అధికారులు**



కార్యాలయం వద్ద చె త్త చెదారం ఉన్న దృశ్యం

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మురికినీరు చేరి చెత్త చెదారంతో పేరుకుపోవడంతో దోమలకు నిలయంగా మారిందని గ్రామస్తులు, ప్రజలు వాపోతున్నారు. కార్యాలయానికి పనుల నిమిత్తం అంగన్‌వాడి సిబ్బంది, ప్రజలు వెళ్తుంటారని, చుట్టు ప్రక్కల హాస్టల్, దేవాలయం, మినరల్ వాటర్ ప్లాంటు ఉన్నాయన్నారు. కార్యాలయం వద్ద చెత్త చెదారం ఉన్నా అధికారులు నిద్రమత్తులో వ్యవహారిస్తున్నారన్నారు. కార్యాలయం ప్రక్కనే మురికి కూపంగా తయారై రోగాలు పడుతున్నా పట్టించుకోకపోవడం గమనార్హమన్నారు. చెత్తా చెదారం, మురికి నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాపించడంతో ప్రజల రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కార్యాలయం వద్ద చెత్త చెదారాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ సచివాలయాల్లో పింఛన్లు పంపిణీ



మాట్లాడుతున్న ఈఓ

**పత్తికొండటౌన్, మేజర్ న్యూస్ :** సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఈఓ నరసింహులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వృద్దులు, వితంతువులకు, వికలాంగులకు పంపిణీ చేయాల్సిన పించన్లను ఈనెల 3వ తేదిన సచివాలయంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇంటి వద్ద ఇవ్వాల్సిన పింఛన్లను సచివాలయాల వద్ద సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు.

# టీడీపీలో చేరిన విశ్రాంత సైనికులు



టీడీపీలో చేరుతున్న విశ్రాంత సైనికులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం విశ్రాంత సైనికులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ సమక్ష్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వివిధ ఫోర్స్‌లలో పని చేసిన విశ్రాంత అధికారులు, సైనికులు డి.మౌలాలి, వెంకటేశ్వర్లు, హఫీజిల్, ఫకృద్దిన్, సుబ్బయ్య, లక్ష్మీనాయక్, ఎల్ నాయక్, కోటేశ్వర్‌రావు, మల్లారెడ్డి, మధుసుధన్, రఫీ, తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విశ్రాంత సైనికులు, అధికారులు తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. దేశానికి సేవ చేసిన సైనికులు టీడీపీలో చేరడం శుభపరిణామమని అన్నారు. వీరి సేవలు పార్టీకి ఎంతో అవసరమని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అందరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## టిప్పర్ డ్రైవర్‌ను
# అసెంబ్లీకి పంపాలని చూడడం జగన్ తప్పా

**- చంద్రబాబు ఇచ్చిన రూ.కోట్లు తీసుకొని ధనికులనే చట్ట సభలకు పంపాలా**

**- చంద్రబాబుపై మండిపడ్డ మంత్రాలయం ఎమ్మెల్యే**



మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** టిప్పర్ డ్రైవర్‌ను అసెంబ్లీకి పంపాలని చూడడం సీఎం జగన్ తప్పా అని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఏమని చెబుతుందని, దేశంలో ప్రతి ఒక్కరూ సమానమని, అందరికి సమాన అవకాశాలు, సమాన హక్కులు ఉంటాయని చంద్రబాబు చేసింది ఏమిటని ప్రశ్నించారు. పొట్ట కూటి కోసం డ్రైవర్ వృత్తిని చేపడితే హాహాహా... టిప్పర్ డ్రైవర్‌కు టిక్కెట్లు ఇచ్చారంటూ అవహేళన చేయడం చంద్రబాబుకే చెల్లిందని, టిప్పర్ డ్రైవర్‌కు వై.ఎస్ జగన్ టికెట్ ఇవ్వడంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో పెద్ద దుమారాన్నే రేపాయి. నిజం. వీరేంజనేయులు ఒక సాధారణ డ్రైవరే.... నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సామాన్యుడు అయితేనేం కష్టపడి ఎం.ఏ, బి.ఈడి., చేశాడు. కుటుంబ పోషణ కోసం ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఈ డ్రైవర్‌కు ధన బలం, కుల బలం లేదు కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసం మాత్రం ఉంది. ప్రజాసేవ చేయాలనే తలంపు ఉండడంతో వైఎస్సార్ పార్టీలో చేరి గుర్తింపు తెచ్చుకున్నాడు. 40ఏళ్లు రాజకీయం, 14ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు నిరుద్యోగాన్ని పెంచి పోషించినందునే ఎందరో నిరుపేద దళిత బిడ్డలు ఉన్నత చదువులు చదివి కూడ టిప్పర్ డ్రైవర్లుగా, కూలీలుగా మారిపోయారు. ప్రజలు చంద్రబాబు వ్యాక్యల నేపథ్యంలో వీరాంజనేయులును అసెంబ్లీకి పంపడం ద్వారా చంద్రబాబు లాంటి వారికి చెంప పెట్టులాంటి తీర్పు శింగనమల ప్రజలు ఇస్తారని భావిస్తున్నానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

# ఆశలన్నీ ఆవిరైనట్లేనా...

**- నేటితో మంత్రాలయం ఎమ్మెల్యే సీటుపై డ్రామాకు తెరపడినట్లే**

**- ఎమ్మిగనూరు సభలో ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేంద్రరెడ్డి పేరు**

**- ఊపిరి పీల్చుకున్న బిసి నాయకులు**

**- అయోమయంలో తిక్కారెడ్డి వర్గీయులు**



చంద్రబాబు నాయుడుతో రాఘవేంద్రరెడ్డి

**కోసిగి, మేజర్‌న్యూస్:** మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి సీటుపై నేటితో డ్రామాకు తెరపడినట్లు కార్యకర్తలు, నాయకులు చర్చించుటుకుంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేంద్రరెడ్డిని ప్రకటించినప్పటి నుండి తిక్కారెడ్డి వ్యతిరేకిస్తూ నిరసనలు, సభలు చేపడుతూనే ఉన్నారు. ఎమ్మెల్యే సీటుపై సరైన అభ్యర్థికి ఇవ్వలేదని వైకాపా పార్టీకి కోవర్టులుగా ఉన్న నాయకులకు ఎమ్మెల్యే టికెట్టు తెలుగుదేశంపార్టీ ఇచ్చిందని తిక్కారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. దాదాపుగా ఎమ్మెల్యే అభ్యర్థి కేటాయించినప్పటి నుండి నేటి వరకు తిక్కారెడ్డి తనకే ఎమ్మెల్యే టికెట్టు వస్తుందని ధీమా వ్యక్తంచేయడం జరుగుతూనే ఉంది. గత రెండురోజుల క్రితం తిక్కారెడ్డికే మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్టు అధిష్టానం ప్రకటించినట్లు షికార్లు-పుకార్లు చేశాయి. దీనితో తిక్కారెడ్డి వర్గీయులు బాణసంచాలు పేలుస్తూ సంబరాల్లో మునిగి తేలారు. తిక్కారెడ్డి వర్గానికి, రాఘవేంద్రరెడ్డి వర్గానికి మద్య హోరాహోరీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. దీనితో అటు తిక్కారెడ్డి వర్గీయులు, ఇటు రాఘవేంద్రరెడ్డి వర్గీయులకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉండేది. ఒకవైపు రాఘవేంద్రరెడ్డికి టికెట్టు ఖాయం కావడంతో బిసి నాయకులు ప్రచారాలు, పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తూ జోషుగా ఉన్నారు. అలాగే తిక్కారెడ్డి గ్రామంల్లోను సభలు, సమావేశాలు ఏర్పాటుచేసి ఎమ్మెల్యే టికెట్ నాకే వస్తుందని ప్రచారం నేనే చేస్తానని చెప్పుతూ ఉండడంతో యే వర్గానికి మద్దత్తు ఇవ్వాలో తెలియని పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు కొట్టుమిట్టాడుతూ ఉండేవారు. ఇప్పటికే దాదాపుగా తిక్కారెడ్డి వర్గీయులు రాఘవేంద్రరెడ్డి మంతనాలు జరిపి పార్టీ ఆదేశాల మేరకు మద్దత్తు తెలపడం జరిగింది. ఆదివారం చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరుకు రావడంతో తిక్కారెడ్డికి మద్దత్తు నిస్తాడా.. రాఘవేంద్రరెడ్డికి మద్దత్తునిస్తాడా.. అనే టెన్షన్‌లో నాయకులు, కార్యకర్తలు మునిగి ఉన్నారు. ఎట్టకేలకు ఎమ్మిగనూరులో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ రాఘవేంద్రరెడ్డికి ఖాయం చేయడం జరిగిందని ఆయన గెలుపు కృషిచేయాలని తెలపడంతో బిసి నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. తిక్కారెడ్డి వర్గీయులు మాత్రం ఏమి చేయాలో తెలియక అయోమయంలో ఉన్నట్లు గుసగుసలాడుతున్నారు. ఏదిఏమైనప్పటికీ మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్‌పై హైడ్రామా నేటితో ముగిసినట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో

## దూదేకుల కులస్తులకు న్యాయం చేస్తాం: టీజీ భరత్



మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక దూదేకుల కులస్తులకు అన్ని విధాల న్యాయం చేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో ఆదివారం దూదేకుల సంఘం పెద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని కులాలు, మతాలకు న్యాయం చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది తామేనని, కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు దూదేకుల కులస్తులు ముందుకు రావాలని కోరారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం వస్తే సమస్యలను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. గతంలో శంకుస్థాపనతోనే ఆగిపోయిన దూదేకుల కులస్తుల కమ్యూనిటీ హాల్‌ను తాను గెలిచిన తర్వాత పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మాయమాటలు చెప్పే వైసీపీ నేతలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కులస్తులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కోడుమూరు నియోజకవర్గ సి.బెళగల్ మండలానికి చెందిన వీరన్నగౌడ్, పొలకల్ తిమ్మప్ప ఆధ్వర్యంలో ఎనగండ్ల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు తిమ్మ గారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు కర్నూలులోని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. విష్ణువర్ధన్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎంపీటీసీ తిమ్మలమ్మ, ఉపసర్పంచ్ గిడ్డయ్య, పాఠశాల చైర్మన్ కిషోర్ నాగరాజు, క్రిష్ణయ్య, మహేశ్వరమ్మ, ఆంజనేయులు, సిహెచ్.వెంకటేష్, కుమార్, నాగరాజు, మురళి, గురుస్వామి, శంకర్‌గౌడ్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వందమంది యువకులు



టీడీపీలో చేరుతున్న యువకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని గణేష్‌నగర్‌కు చెందిన వైసీపీ యువత శివప్రసాద్, జయరాంతోపాటు 100 మంది యువకులు ఆదివారం పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. గౌరు చరితారెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నారాయణ, జయరాం, లక్ష్మీమధు, శ్రీను, ఆది, మధు, మద్ది, ధను, శేఖర్, రాజశేఖర్, రఘు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు పురుషోత్తంరెడ్డి, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నాగముణి, మాంద్ర నరేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన

## కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు



చంద్రబాబునాయుడుతో బస్తిపాటి నాగరాజు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు కలిశారు. కర్నూలు ఎంపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన చంద్రబాబునాయుడుకు బస్తిపాటి నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధిక స్థానాల్లో టీడీపీ విజయం సాధిస్తుందని నాగరాజు చంద్రబాబుకు తెలిపారు.

## ప్రత్యేక ప్రార్థనలతో ఈస్టర్ వేడుకలు



రంగులు చల్లుకుంటున్న యువత

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఈస్టర్ క్రైస్తవులకు అతిపెద్ద పండుగ. ఈస్టర్ పండుగను పురస్కరించుకుని బండిఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు అందరూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రభువైన క్రీస్తు పరమపదించిన మూడు రోజుల తరువాత ఈస్టర్ పండుగను క్రైస్తవులు అందరూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. క్రిస్మస్ పండుగలాగా ఈ పండుగ ప్రతి సంవత్సరం ఒకే తేదీన రాదు. మార్చి నెల 21వ తేదీన, తరువాత పౌర్ణమి పూర్తి అయ్యి వచ్చే తొలి ఆదివారం ఈస్టర్ పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీ. అందులో భాగంగానే బండిఆత్మకూరు మండలంలో క్రైస్తవులు, సంఘ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు.

# ఎన్నికల కమిషన్ నిర్ణయం సరైంది కాదు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాల్లో వాలంటీర్లను భాగస్వామ్యం చేయకూడదని ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు భీమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్లూరు పరిధిలోని ఎమ్మెల్యే స్వగృహంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్.జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక ప్రతిపక్ష పార్టీలు వాలంటరీ వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సీట్ల కేటాయింపులో సీఎం జగన్ అన్ని వర్గాలకు న్యాయం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ 175 స్థానాలు సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైసీపీ మహిళా రీజినల్ కో-ఆర్డినేటర్ గాజుల శ్వేతారెడ్డి, ఎరుకలి వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మిద్దె తిరుపాలు, షాపూరి వీరయ్య పాల్గొన్నారు.

# యేసయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈస్టర్ పర్వదినం యేసయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని నంద్యాల వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ రక్షణాలయంలో ఈస్టర్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో శిల్పా రవి పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, కౌన్సిలర్ మనోరంజని, రాష్ట్ర వైయస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యదర్శి కారు రవికుమార్, స్థానిక చర్చి పెద్దలు ఇమ్మానియేల్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో అందరమూ అనేక ఇబ్బందులు పడ్డామని దేవుని దయవల్ల నేడు జీవిస్తున్న అందరూ మరో కొత్త జీవితాన్ని ప్రారంభించామని ఇదంతా భగవంతుని దీవెనలు ఆశీస్సులు మనందరిపై ఉండడం వల్లనే జరిగిందన్నారు. ఈస్టర్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి ఆ యేసయ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఉండాలని కోరారు. మీ అందరి ఆశీస్సులు దీవెనలు శిల్పా కుటుంబంపై చూపిన ప్రేమ అభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో మీ అందరి ప్రార్థనల్లో జగనన్నను, తనను గుర్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్రం బాగుండాలంటే రాజు బాగుండాలని మీ అందరి ఆశీస్సులు నాపై జగన్ అన్నపై ఉండాలని కోరారు. ప్రత్యేకంగా నంద్యాల ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.




తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మాట్లాడుతున్న వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



శిల్పా రవిని బిషప్‌లు ఆశీర్వదిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌కుమార్, జర్నలిస్ట్ రాజు, ప్రభాకర్, సాల్మన్ రాజు, మన్యంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జ్ఞాన మార్గంలో నడవాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్ ఈస్టర్ పండుగ పురస్కరించుకుని నంద్యాలలోని పలు చర్చిలను సందర్శించారు. పెద్ద చర్చి, హోసన్న మందిర్, జ్ఞానపురం చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని అందరికి ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బిషప్ వరప్రసాద్ ఎన్‌ఎండి ఫరూక్‌ను ఆశీర్వదించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఎన్‌ఎండి ఫరూక్ తెలిపారు. ఫరూక్ వెంట మాజీ కౌన్సిలర్ కృపాకర్, కేవరపాటి రవి, చిన్న మిద్దె హుస్సేన్, ఇమాన్యుయల్, భరత్‌బాబు, తిమ్మయ్య, బాలతిమ్మయ్య, తదితరులు ఉన్నారు.



ప్రత్యేక ప్రార్థనలలో ఎన్‌ఎండి ఫరూక్

అధికారంలోకి రాగానే

## కర్నూలును ఆదుకోండి

★ ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు



**ఎమ్మిగనూరుటౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాను అధికారంలోకి రాగానే అన్ని విధాల ఆదుకోవాలని పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు వారి అధినేత చంద్రబాబును కోరారు. గత అధికారంలో టెక్స్‌టైల్ పార్క్ స్థలాన్ని కేటాయించిన జగన్ ప్రభుత్వం విస్మరించిందని గుర్తు చేశారు. అక్కడ జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అడ్డుకొని చేనేతలకు టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, రైతులకు గుండ్రేవుల, వేదావతి ప్రాజెక్టులతో పాటు ఆర్డీఎస్ కుడి కాల్వ నిర్మించి ఆదుకోవాలన్నారు. ఉర్దూ యూనివర్సిటీని అభివృద్ధి చేసి, క్యాన్సర్ వైద్యశాలకు మహర్దశ కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో తాగునీటి కష్టాలను తీర్చాలని కోరారు.

# చంద్రబాబుతోనే ప్రజాపాలన సాధ్యం

### - నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుతోనే ప్రజా పాలన సాధ్యమని టీడీపీ నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం ఆమె నివాసంలో కల్లూరు మండలానికి చెందిన యువకులు టీడీపీలోకి భారీగా చేరారు. కల్లూరు అర్బన్ వార్డులు గణేష్‌నగర్, శరీన్‌నగర్, వీకర్‌సెక్షన్ కాలనీ, చెన్నమ్మ సర్కిల్, కృష్ణానగర్‌ప్రాంతాలతోపాటు ఓర్వకల్లు మండలం బైరాపురం గ్రామానికి చెందిన దాదాపు 800ల మంది యువకులు, మహిళలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి బైరెడ్డి శబరి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన సాగుతుందన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. వైసీపీ పాలనలో నిరుద్యోగ యువత ఉద్యోగవకాశాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యారన్నారు. రానున్న రోజుల్లో రాక్షసపాలన పోయి చంద్రబాబు సారథ్యంలో ప్రజా పాలన చూస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలన్నారు. శివ, ఈశ్వర్, జయరాం, లక్ష్మీ, నారాయణ, మధు, రామక్రిష్ణారెడ్డి, శ్రీను, పరమేష్, వెంకటాద్రి, తిరుమల్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



టీడీపీలోకి చేరుతున్న యువకులు

# సంచార జాతుల గుర్తింపు వైఎస్ జగన్‌తోనే సాధ్యం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** సంచార జాతుల గుర్తింపు వైయస్ జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో జంగాల జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కూడా చైర్మన్ కోట్ల హర్షవర్దన్ రెడ్డి,వైసీపీ అభ్యర్థి జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి,మండల కన్వీనర్ రమేష్ నాయుడు,సొసైటి చైర్మన్ కృష్ణారెడ్డి,హర్షయూత్ అద్యక్షులు ప్రవీణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 సంచార జాతులను ఒక్కటిగా చేసి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. సంచార జీవితాల జీవితాల్లో వెలుగు నింపడం కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి సంచార జాతులను ఎంబీసీ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి 12 మంది డైరెక్టర్లను నియమించి 32 కులాల అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం కృషి చేసిందని వారు తెలిపారు. అదేవిధంగా సంచార జాతులవారు వైసీపీ ప్రభుత్వంలో 5 లక్షల మంది లబ్ది పొందారని రూ 1290 కోట్ల రూపాయలను వారికోసం అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని వారు కొనియాడారు. రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సంచార జాతులను ప్రత్యేకమైన జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలో ఎప్పుడు ఏ అవసరం వచ్చినా పనిచేసింది మేమేనని, ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తామని



అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, ఎంపీ అభ్యర్థి బి.వై రామయ్య ఫ్యాన్ గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. చంద్రబాబు నాయుడు మోసపూరితమైన మాటలతో సీఎం కుర్చిని దక్కించుకునేందుకు అమలుకు వీలు లేని పథకాలను ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి మోసపోకండి అని అన్నారు. ఎంతో అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేసింది శూన్యమేనని వారు విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని, ప్రతి కుటుంబంలోనూ జగన్మోహన్ రెడ్డి పథకం అందిందని, వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ఇదే పథకాలను కొనసాగిస్తూ,కొత్త పథకాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి బాట పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవి కుమార్ రెడ్డి, శ్రీనివాస్ ఆచారి, వర్కూరు ఈశ్వర్ రెడ్డి, కృష్ణాపురం శ్రీనివాస్ రెడ్డి, బుడగ జంగాల నాయకులు మద్ది, ఎల్లప్ప, తిమ్మప్ప, నడిపిన్న, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాలు

★ ఆశ్చర్యానికి గురైన భక్తులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద గ్రామంలో కొండ గుహల్లో కొలువైన శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయంలో ఉన్న శివలింగాన్ని ఆదివారం సూర్యోదయం వేళకు సూర్యకిరణాలు తాకాయి. దేవాలయం గర్బ గుడిపై బండారాయితో కూడి ఉంది. దేవాలయం గర్బ గుడికి వెళ్లి అర్చకుడు పూజలు చెయాలన్న భక్తులు ధైవదర్శనం చేసుకోవాలన్న గర్బగుడిలోకి పండు ముసలి వాళ్ళ లాగ వంగి ప్రవేశించాలి. దేవాలయానికి ఎక్కడ చిన్న రంధ్రం కూడా లేదు. సుర్య కిరణాలు పడడానికి కూడా వీలు పడదు. అలాంటి అప్పుడు ఏకంగా శివలింగానికి ఈ సూర్య కిరాణాలు ఎలా పడ్డాయని దేవాలయ అర్చకుడు, భక్తులు ఆశ్చర్యానికి గురైయ్యారు. ఇది ఒక అద్భుతం.. శివుని లీల.. అంటూ ఓం నమః శివాయ అంటూ భక్తులు రెండు చేతులను జోడించి శ్రీ సిద్దేశ్వరస్వామికి మొక్కారు.



హొళగుంద కొండ గుహల్లో వెలసిన సిద్దేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాల దృశ్యం

# దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామికి విశేషంగా పూజలు



విశేష అలంకరణలో మాళమల్లేశ్వరస్వామి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ప్రసిద్ద క్షేత్రం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి దేవాలయం. ఆదివారం స్వామి వారి వారం కావడంతో భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చారు. స్వామి వారికి ఆలయ ఆర్చకులు మహేశ్‌స్వామి, మల్లయ్యస్వామిలు ఉదయాన్నే రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చాన, ఆకుల పూజా, ఆలంకరణ చేసి మహా మంగళారతి పూజలు చేశారు. మాళమ్మ అమ్మ వారికి కుంకుమ, బండారు అర్చన పూజలు చేశారు. భక్తులు సాస్టాంగా నమస్కారాలు చేస్తూ దేవరగట్టు దేవాలయానికి ఉన్న మొట్లకు కుంకుమ, బండారు బోట్ల పెట్టి స్వామి వారికి భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కుబడులను తీర్చుకున్నారు. దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. వచ్చిన భక్తుల ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది.

ఆదరించి గెలిపించండి

# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తా

★ ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** ఆదరించి గెలిపించండి ముస్లీం మైనార్టీల అభివృద్దికి కృషి చేస్తానని ఆలూరు నియోజికవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక శాలి మసీదులో ముస్లీం మైనార్టీ కులస్తులతో కలిసి భక్తిశ్రద్దలతో నమాజ్ చేశారు. కుల పెద్దలతో కలిసి దైవ ప్రార్థన చేశారు. అనంతరం పండ్లు పలహారాలను తినిపించి రోజాను విడిపించారు. ఈ సందర్బంగా ముస్లీం కుల పెద్దలు ఆయనకు శాల్వను కప్పి పూలమాలను వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం బంగడి బాషా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యాక్రమానికి హజరైయ్యారు. ఈ సందర్బంగా విరుపాక్షి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగమ్‌మోహన్‌రెడ్డి నాకు ఆలూరు స్థానానికి అవకాశం కల్పించారని హొళగుందలో ముస్లీంలు ఆధికంగా ఉన్నరని ఒక్క సారీ ఆదరించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సమస్యలు ఏమైనా ఉన్నా కృషి చేస్తాను మైనార్టీల అభివృద్దికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. మీ సమస్య ఏదైనా ఉంటే నేరుగా నన్ను కలవాలన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబునాయుడు బీజేపీతో పోత్తు పెట్టుకున్నాడని వారి ద్వారా ముస్లీంలకు ఏ పని జరగదని చెప్పారు. ఈ కార్యాక్రమంలో కనీనర్ సఫివుల్లా, ముస్లీం కుల పెద్దలు శాలీ పక్రుద్దీన్, మచ్చావలి, షబ్బీర్, వైసీపీ నాయకులు దొడ్డబసప్ప, హనుమప్ప, ఎస్‌కే గిరి తదితరులు పాల్గొన్నారు.



మసీదులో నమాజ్ చేస్తున్న విరుపాక్షి



పండ్లు పలహారాలు తినిపిస్తున్న దృశ్యం

# ఎన్నికల వేళ టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం 28వ వార్డు పందిపాడు గ్రామంలో దాదాపు 30 తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన, కుటుంబాలు మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు పాణ్యం యువనేత కాటసాని శివనరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే, యువనేత ఒక్కొక్కరికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం అని అన్నారు ఎమ్మెల్యే. భవానీ, షేక్షావలి, భాస్కర్, జహింగిర్, పరుశరాము, రియాజ్, శ్రీను, వలి, చక్రి, గోపాల్, మున్న, తదితర 30 కుటుంబాలు ఆదివారం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కల్లూరు సింగిల్‌విండో ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షులు భేమేష్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, రామకృష్ణయాదవ్, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలనే ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ దస్తగిరిరెడ్డి



రోగులకు వైద్య చికిత్సలు చేస్తున్న వైద్యులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** తనకు జన్మనిచ్చి ఇంతటి స్థాయిలో నిలిపిన సొంత ఊరు మంగంపల్లె గ్రామంలోని ప్రజలకు సేవ చేయాలనే పెద్దిరె డ్డి తిమ్మారెడ్డి ట్ర స్ట్ ఆధ్వర్యంలో ఉచిత కార్పొరేట్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నంద్యాల శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్, విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి అన్నారు. సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజావైద్యశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 42వ ఉచిత వైద్య శిబిరంలో వియవంతంగా నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సమావేశంలో దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులతో రోగులను ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఈశిబిరంలో 1200మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతినెల చివరి ఆదివారం పేదలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలీఇపారు. డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ మా అబ్బ జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబుబలు, షుగర్, బీపీ, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన జబ్బులకు, దంత వ్యాధులు, చర్మవ్యాధులకు వైద్య సేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలిపారు.

# అధికారంలోకి వచ్చాక దొంగల భరతం పడతాం

★ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వి జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరుటౌన్ ,మేజర్‌న్యూస్ :** టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎమ్మిగనూరులో ఉన్న దొంగల భరతం పడుతామని ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వి జయనాగేశ్వరరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులను హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎమ్మిగనూరుకు తాగునీటి కోసం సేకరించిన వంద ఏకరాల భూమిని రియల్ ఏస్టేట్ వ్యాపారంగా మార్చారని, దానిపై విచారించి తాటతీస్తామన్నారు. అంతేకాక చేనేతలకు కోసం టెక్స్‌టైల్ పార్క్‌కు చంద్రబాబు వంద ఏకరాలు కేటాయిస్తే దాన్ని జగన్‌రెడ్డి లేఅవుట్ వేసి అమ్ముకోవడం విడ్డూరం అన్నారు. ఎప్పటిలానే ఎమ్మిగనూరు అభివృద్ధి అంటే బి.వి, మాచాని కుటుంబంతోనే సాధ్యమనేది, రెండు కుటుంబాలు కలిసి మరోసారి నిరూపిస్తామన్నారు. మాచాని సోమనాథ్‌తో కలిసి అభివృద్ధి అంటే పట్టణంలో రెండు కుటుంబాలే చిరకాలం గుర్తు ఉండేలా చేస్తామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఇచ్చిన హామీల్లో సీపీఎస్ రద్దు ఎందుకు చేయలేదన్నారు. యువతకు



ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. సన్న బియ్యం అని ఉడకని బియ్యాన్ని అందించారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టులను అందించలేక రాయలసీమ ద్రోహిగా నిలిచారని ధ్వజమెత్తారు. మీ అందరి ఆశీర్వాదంతో పైన వున్న మానాన్నపై ఉన్న ప్రేమానురాగాలు మీరు చూయించి గెలిపించాలని ప్రార్థించారు.

# శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న శ్రీ సంకల్ప్ పాఠశాలలో కిండర్ గార్టెన్ చిన్నారులకు ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రం ప్రధాన స్వీకారోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సుధాకర్ వారి సతీమణి రమ్యారెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది కిండర్ గార్టెన్ చిన్నారులు,వారి తల్లితండ్రులు పాల్గొన్నారు. చైర్మన్ సుధాకర్,రమ్యారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగాచిన్నారులు వేసిన లఘు నాటికలు,రైమ్స్,నృత్యాలు,ఉపన్యాసాలు,ఏకపాత్రాభినయాలు చూపరులని ఆకట్టుకున్నాయి. గురు-శిష్యుల బంధాన్ని తెలిపే ఏకలవ్య ఏకపాత్రాభినయం కనువిందు చేసింది. చిన్నారుల తల్లిదండ్రులు తమ ప్రసంగంలో ఈ గ్రాడ్యుయేషన్ డే లో మమల్ని భాగస్వామ్యులను చేయడం అత్యంత ఆనందంగా ఉందని ఈ పాఠశాలలో జరుగుతున్న కృత్యాధార విధానాల ద్వారా తమ పిల్లలుఎంతో బుద్ధి వికాసంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందించుకున్నారని ఇక్కడి ఆహ్లాదకర వాతావరణంతో పాటు యాజమాన్యం వారు మరియు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అనన్య సామాన్యమైనదని వారు తెలిపారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ వస్త్రాలంకరణలో చూపరులను మురిపిస్తూ చైర్మన్ చేతుల మీదుగా మెమెంటోలను స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆనందోత్సవాలతో విజయవంతంగా ముగిసింది.

# ఎస్సీల మీద చంద్రబాబు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారు..ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీల మీద కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని విమర్శించారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో ప్రైవేటు డ్రైవర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగనమల ఎన్నికల యాత్రలో వైకాపా అభ్యర్థి టిప్పర్ డ్రైవర్ అని హేళనగా మాట్లాడారని అన్నారు. చంద్రబాబు మనస్తత్వాన్ని ప్రజలు గమనించాలన్నారు. సింగనమల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చదువుకున్న విద్యావంతుడని డ్రైవర్‌గా పని చేశారని ప్రజలతో మంచిగా ఉన్న వ్యక్తి కాబట్టే తమ నేత జగన్మోహన్ రెడ్డి ఆయనను అభ్యర్థిగా ఎంపిక చేసారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2017 నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా నేను వేసిన రోడ్లు వీధిలైట్లు అభివృద్ధి చూసి ప్రజలు ఓట్లు వేయాలని చెప్పడం జరిగిందన్నారు. పేదవారికి రాజకీయాలు అవసరమా అని ఆయన మాట్లాడడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రం ఎస్సీ ఎస్టీల మీద ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తారన్నారు. పేదవారు కూడా అందలం ఎక్కాలని కులమత భేదాలు లేకుండా రాజకీయంగా అందరూ ఎదగాలని మా నేత జగన్మోహన్ రెడ్డి సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్సీలకు టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. దానిమీద ఆయన హేళనగా మాట్లాడడం జరిగిందన్నారు. డ్రైవర్లు అంటే చులకనగా మాట్లాడడం తగదన్నారు. వాలంటీర్ వ్యవస్థను విమర్శించిన ఆయన తిరిగి వాలంటీర్లపై ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నారు అన్నారు. అవ్వ తాతలకు పెన్షన్ వాలంటీర్లు ఇవ్వకుండా తిరిగి గ్రామ సచివాలయాల వద్దకే వెళ్లి తెచ్చుకునేలా కుటిల రాజకీయాలు చేశారన్నారు. పెత్తందారుల తరపున చంద్రబాబు పేదల తరపున వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ప్రజలు ఆలోచించాలన్నారు. చంద్రబాబు చిల్లర రాజకీయాలను ప్రజలు గమనించాలన్నారు. ప్రైవేటు డ్రైవర్ల సంఘం తరపున మాదం కిషోర్ మాట్లాడుతూ చంద్రబాబుకు ఎస్సీల మీద ఎందుకంత కోపం అని మేము రాజకీయాల్లోకి రావడం ఆయనకు ఇష్టం లేనట్టుగా ఉన్నట్టుందన్నారు. డ్రైవర్లను అంత చల్లగా చూసి మాట్లాడడం తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో డ్రైవర్లు ఎస్సీలు ఆయనకు బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బాలబ్బి, ప్రైవేట్ డ్రైవర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు గంగుల నాని

# నేతల నిర్లక్ష్యమే నగరానికి జలగండం

(మొదటిపేజి తరువాయి..)

దీంతో నగరానికి జలగండం ఏర్పడింది. రానున్న రోజుల్లో నీటి కష్టాలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. నగర పరిధిలో 52వార్డులుండగా 33వార్డులకు మాత్రం నిత్యం నీటిని సరఫరా చేయడం జరుగుతుండగా మిగతా వార్డులకు రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేయడం జరుగుతోంది. అయితే వర్షాభావ పరిస్థితుల రీత్యా జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటిపోయాయి. నగరానికి ప్రధాన నీటి వనరు సుంకేసుల జలాశయం. వాటిలో నీటి నిల్వలు అడుగంటిపోయాయి. దీనికి తోడు రోజు రోజుకు ఎండలు మండిపోతున్నాయి. దీంతో తాగునీటి సమస్య మరింత జఠిలం కానుంది. జలాశయంలో నీటి నిల్వలు అడుగంటిపోవడంతో నగర పాలక సంస్థ అధికారులు నగరంలోని అన్ని వార్డులకు 1వతేదీ నుంచి రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. నగరంలో 6లక్షలకుపైగా జనాభా ఉంది. 33వార్డులకు రోజూ నీటిని సరఫరా చేస్తూ కల్లూరు, శివారు కాలనీలు, కొత్త విలీనమైన లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడు గ్రామ పంచాయతీల్లోని వార్డులకు రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు ఒకవైపు.. పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల నగర ప్రజలకు నీటి కష్టాలు వచ్చాయి. వాస్తవానికి నగరానికి ప్రధాన నీటి వనరు సుంకేసుల జలాశయం. అయితే ఈ జలాశయంలో 1.2టీఎంసీ నీటిని నిల్వ చేయడానికి అవకాశం ఉంది. నగరంలో 6లక్షల జనాభా నివసిస్తుంటే ఈ జనాభాకు 1.8టీఎంసీల నీరు అవసరం అవుతుంది. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో 45రోజులకు సరిపడ నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు గాని, రాజకీయ నాయకులు గాని ప్రస్తుతం ఉన్న సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌ను విస్తరించి ఉంటే నీటి సమస్య వచ్చేది కాదు. ప్రస్తుతం ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ 350 ఎకరాల్లో ఉంది. దాని పక్కన 150ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఆ స్థలానికి మరింత కలుపుకొని సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ విస్తరించే దిశగా అధికారులు గాని, పాలకులు గాని ఆలోచించకుండా వారి స్వార్థం కోసం సమస్యను పక్కన పెట్టేశారు. వాటితోపాటు నగరంలో దాదాపు 600లకుపైగా చేతిపంపులున్నట్లు అధికారులే చెబుతున్నారు. ఇందులో 75శాతానికి పైగా బోర్లు పనిచేయడం లేదు. వాటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉండగా ఎవరూ వాటి గురించి పట్టించుకోవడం లేదు. సమస్యను పరిష్కరించాలని ఆయా వార్డుల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా వారు స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. కనీసం అందుబాటులో ఉన్న చేతిపంపులనైనా వినియోగంలోకి తెచ్చి ఉంటే వేసవిలో కొంతమేర నీటి సమస్య తప్పేదని ప్రజలు చెబుతున్నారు. కల్లూరు కాలనీలతోపాటు కొత్త విలీనమైన పంచాయతీల్లోని ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ప్రస్తుతం నగరానికి 70కిలోమీటర్ల దూరంలో ఉన్న గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి కేసీ కెనాల్ ద్వారా సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌కు నీటిని తీసుకవచ్చి అక్కడి నుంచి నగర వాసులకు నీటిని అందిస్తున్నారు. అయితే గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌లో నీరు వచ్చేలోపు సగం వరకు నీరు వృధా అయ్యే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో నగరంలో రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

## టీడీపీ అధినేతకు మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి స్వాగతం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజాగళం కార్యక్రమం ఎమ్మిగనూరులో నిర్వహించారు. ఆదివారం మంత్రాలయం ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. చంద్రబాబు వెంట టీడీపీ జిల్లా అధ్యక్షుడు బి.టి నాయుడు ఉన్నారు.



# మేమంతా సిద్ధం బస్సు యాత్రకు విశేష స్పందన

– జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్ అన్నారు. ఆదివారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. జనం గుండెల నిండా జగనన్న ఉన్నాడన్నారు. ఈ ఎన్నికల్లో బాబు కూటమి ఓటమి తప్పదన్నారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో 14అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో వైసీపీ విజయం తథ్యమన్నారు. చంద్రబాబు ఇచ్చే హామీలను ప్రజలు నమ్మరన్నారు. బాబు కూటమి ఎన్ని కుట్రలు చేసినా వైసీపీ విజయాన్ని అడ్డుకోలేరన్నారు.

# శ్రీశైల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో స్వామి,అమ్మవార్ల దర్శనార్థమై ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి,స్వామి,అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి,అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

**ఆది దంపతులకు శాస్త్రోక్తంగా పల్లకి ఉత్సవం :** లోక కళ్యాణం కోసం శ్రీశైల దేవస్థానంలో శ్రీస్వామి,అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో సర్కారీ సేవగా జరిపించబడుతోంది. ఈ క్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతిపూజ జరిపించి అనంతరం శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించారు.

**భక్తులను అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని,ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.

# వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపండి..బైరెడ్డి శబరి

**100 మంది వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక**

**ఎమ్మెల్యేతో పని చేయించుకోవాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్లాలా.. ?**

**నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమా..!**

**300 బైక్‌లతో ర్యాలీ.. వైసీపీ నుండి టిడిపిలో చేరిక**



**పాములపాడు మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని టిడిపి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం యువ నాయకుడు కురువ రమేష్ ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బైరెడ్డి శబరిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కడానికి మాత్రమే పరిమితమయ్యారని రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జాడ లేదని ప్రాజెక్టులు ఏ ఒక్కటి కూడా పూర్తి అసమర్థుడు ముఖ్యమంత్రి అని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రస్తుతం రాష్ట్రం పాములపాడు లో టిడిపి కంచుకోట అని వాక్యానించారు .నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి గిత్త జయ సూర్యను నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు అంతకుముందు 300 బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించారు మిట్ట కందల వైసిపి సర్పంచ్ అభ్యర్థి మల్లికార్జునతోవైసీపీలో నుంచి టీడీపీలోకి చేరిన 100 మంది మిట్టకందాల గ్రామస్తులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం కష్టపడదామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాకరవాద చిన్న వెంకటస్వామి ,మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బిజెపి నాయకులు చెల్లా దామోదర్ రెడ్డి, జనసేన నాయకులు రాము, జూపాడుబంగ్లా మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునికి వెండి, బంగారు పడిగే విరాళం



వెండి నాగే పడగలను ఆలయ సిబ్బందికి వితరణగా ఇస్తున్న భక్తులు

**పాణ్యం,మేజర్ న్యూస్:** పాణ్యం మండలం, ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి భక్తులు వెండి పడిగే, బంగారు పడిగే ఆదివారం వితరణ చేసినట్లు ఆలయ ఈవో ఎం.రామకృష్ణ తెలిపారు. కడప జిల్లా, దువ్వూరు మండలం, క్రిష్ణం పల్లె గ్రామానికి చెందిన పోతన హరికృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులు 1 కేజీ 25 గ్రాముల వెండి నాగ పడిగె, అదేవిధంగా అవుకు మండలం, చెన్నంపల్లె గ్రామానికి చెందిన యాదాటి వీరశేఖర్ రెడ్డి, 6 గ్రాముల బంగారు నాగపడిగెను వితరణ చేశారు. విరాళం ఇచ్చిన ఇరువురి భక్తులు ఆల్ ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు, నిర్వహించి, ప్రసాదం అందజేశారు.

## ఘనంగా పునరుత్థాన దినోత్సవం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలో పునరుత్థాన పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుండి చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించి క్రీస్తు పునరుత్థాన వేడుకలను భక్తిశ్రద్ధలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద భోదనం, ముత్యాలపాడు చాగలమర్రి, మద్దూరు, పెద్ద వంగలి తోడేళ్లపల్లె, పాస్టర్ రేట్ పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ పండుగను తెల్లవారుజామునుండే జరుపుకోవడం ఆనవాయితీ, ఏసుక్రీస్తు గత శుక్రవారం రోజు గుడ్ ఫ్రైడే చనిపోయి పాతిపెట్టబడి తిరిగి మూడవ దినాన ఆదివారం జీవంతో ఏసుక్రీస్తు లేయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రపంచ దేశాల్లోని ఎందరో మహా మహులు రాజులు చనిపోయారు. వారి



ప్రసంగిస్తున్న చర్చి ఫాదర్ సంజీవ్ రాయ్

సమాధులు నేటికీ శవంతోనే కప్పబడి ఉంటాయి. అయితే ఏసుక్రీస్తు సమాధి మాత్రమే నేటికీ ఖాళీగా దర్శనమిస్తుంది. ఈయన పుట్టుకతో జననం ధృవీకరించబడింది. ఏసుక్రీస్తు చావుతో మరణం ధ్రువీకరించబడింది. చనిపోయిన వ్యక్తి భూమిలో పాతపెట్టబడి అంగనవాళ్లు నేటికీ ఆడవాళ్లు చూడవచ్చు.కానీ ఏసుక్రీస్తు ప్రభువుల వారు మాత్రమే సమాధిలో లేకపోవడం తోనే తిరిగి జీవింప చేసి సర్వ మానవాళికి రక్షణను దయ చేయడం జరిగిందన్నారు.ఆనాటి నుండి నేటి వరకు క్రైస్తవులు ఏసుక్రీస్తు తిరిగి జీవం పని చేయడం వల్ల ఆయనకు గుర్తుగా వసంతోత్సవము జరుపుకోవడం ఆనవాయితీగా ఉంది.ఈ సందర్భంగా చర్చి ఫాదర్‌లు రెవరెండ్ సంపత్ సౌందర్య రాజు ,రెవరెండ్ సంజీవ్‌రాయి, జీవి చంద్రశేఖర్, రెవరెండ్ చిరంజీవి. రెవరెండ్ లాంబర్ట్, ఆర్సీఎం చర్చి ఫాదర్ ప్రకాష్, మార్తోమా, చర్చి ఫాదర్ లతోపాటు ఇతర ప్రైవేటు చర్చిల ఫాదర్లు ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొని ప్రత్యేక ప్రార్ధనలు ఏర్పాటు చేశారు. అనంతరం పునరుత్థాన దినానికి వి గురుతుగా యువకులు వసంతోత్సవాన్ని కనుల విందుగా జరుపుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసిన బుగ్గ రాముడు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిని 38వ వార్డు వైయస్సార్ నగర్ టిడిపి సీనియర్ నాయకులు బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ బుగ్గ రాముడు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఆదివారం పట్టణంలోని డాబరాల మసీద్ వద్ద టిడిపి ఎంపీ అభ్యర్థి కార్యాలయాన్ని బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా బుగ్గరాముడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా బుగ్గ రాముడు మాట్లాడుతూ తెలుగుదేశ పార్టీ గెలుపు కోసం వార్డులో అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన తర్వాత వార్డు సమస్యలు వెంటనే పరిష్కరించాలని తాడికొండ బుగ్గ రాముడు బైరెడ్డిని కోరారు దానికి స్పందించిన బైరెడ్డి టిడిపి అధికారం రాగానే కాలనీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు వడ్డే నాగేంద్ర మునగాల రమేష్ రెడ్డి హిమాం హుస్సేని తాడికొండ మహేష్ బాబు వడ్డే రామకృష్ణ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా శెట్టి విజయకుమార్



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ (ఎస్ఏబీసీఏ) అధ్యక్షుడిగా శెట్టి విజయకుమార్‌ను సర్వసభ్య సమావేశంలో కాంట్రాక్టర్స్, బిల్డర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన సన్నిహితులు, బలిజ వర్గీయులు ఆదివారం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆరో కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఎండీగానూ, అహోబిళం శ్రీకృష్ణ దేవరాయ కాపు అన్నదాన సత్రం అధ్యక్షులుగా శెట్టి విజయ్ కుమార్ బాధ్యతలునిర్వహిస్తున్నారు.అలాగే ఆయన సబ్కా (ఎస్ఏబీసీఏ) ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయనను అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల పలువురుహర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి బాధ్యతలు మరెన్నో ఆయన చేపట్టాలని, ఉన్నతంగా రాణించాలని బలిజసంఘీయులు, సన్నిహితులు పిలుపునిచ్చారు.ఈసందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. శెట్టివిజయ్ కుమార్ ది నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం కాగా, ఆయన హైదరాబాద్ లో స్థిరపడ్డారు. వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ పండుగను జరుపుకున్న క్రైస్తవులు



కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సోదర సోదరీమణులు

**నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :** ఆదివారం ఈస్టర్ పండు సందర్భంగా సి.యస్.ఐ పునరుత్థాన ఆలయం నందికోట్కూరు నందు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. డీనరీ ఛైర్మెన్ రెవ. నర్రా మైకేల్ శ్యాంసుందర్ బాబు వాక్య పరిచర్య చేసి సందేశం అందించారు. చర్చి నందు మతపెద్దలు ప్రత్యేక ఈస్టర్ ప్రార్ధనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోదించారు. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణం ను అనుభవించి మూడవ దినమున పునరుత్థానం అయ్యారని చెప్పారు. ప్రభువు చూపిన మార్గంలో శాంతి సహనం తదితర సహకార గుణాలతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవ. ఉత్తమ్ వర ప్రెస్బిటర్, బి.జాన్ క్రిసోష్టం సెక్రటరి, లింగం జయచంద్ర బాబు ట్రెజరర్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కెజిబివి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం - ప్రిన్సిపల్ దాక్షాయిని

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు కస్తూర్బా పాఠశాలలో ఇంటర్, ఆరవ తరగతి చేరడానికి దరఖాస్తుల ఆహ్వానం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ దాక్షాయిని తెలిపారు. ఏప్రిల్ 11వ తేది లోపు 2024-25 విద్యా సంవత్సరానికిగాను దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. పేద విద్యార్థులు ఎస్‌టీ, యస్సీ, మైనారిటి కుటుంబాలకు చెందిన బాలికలు బడి మానేసిన పిల్లలు అనాథలు బాలికలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కేవలం బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో చేరే విద్యార్థులకు కుల, ఆదాయ ధృవ పత్రాలు తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు జతపరచి ఇవ్వాలని కోరారు. ఆరవతరగతికి 40 సీట్లు, ఇంటర్ బైపీసీలో 40 సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని మండల తల్లిదండ్రులు విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

## రంజాన్ మాసం పవిత్రమైనది - ఎమ్మెల్యే శిల్పా రవి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. రంజాన్‌ను పురష్కరించుకొని నంద్యాల పట్టణంలోని పెద్ద మార్కెట్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యేతోపాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాష , మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సాలు హాజరయ్యారు. ముందుగా మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మార్కెట్ కమిటి ప్రతినిధులు కలాం, సాదిక్, ప్రసాద్‌లు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీని సన్మానించారు. వైస్ ఛైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్, ఆలీ, జాకీర్ హుసేన్, సునీత అమృతరాజ్, సాదిక్, తబ్రేజ్, తమీమ్, కృష్ణమోహన్, మజీద్, ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ వేడుకల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ దారా



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ గుడ్ ఫ్రైడే పండుగను ఆయా గ్రామాలలోని చర్చిలలో ఘనంగా నిర్వహించుకున్నారు పాములపాడు మండల కేంద్రంలోని జెరుసైలెం మినిస్ట్రీస్ లో నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ ధార, వైసిపిమండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డిలుపాల్గొన్నారు. బ్రదర్ సామ్సంన్ ఎఫ్రా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోధించారు. జిల్లాలోని అన్ని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో మత పెద్దలు ప్రత్యేక ఈస్టర్ ప్రార్ధనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు.శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును అనుభవించి, మూడవ దినము ఆదివారం న పునరుత్థానము అయ్యారని చెప్పారు. ఆయన తన రక్తములతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారని అన్నారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసము కలిగిన వారికిఆయన అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రభువు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు.విజయసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రావు, బాలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన రామతీర్థం వైసీపీ నాయకులు, కార్యకర్తలు

**బనగానపల్లె, మేజర్ న్యూస్:** బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామం నుంచిభారీగాటీడీపీలోకిచేరిన వైసీపీకి చెందిన నాయకులు కీలక నేతలు, కార్యకర్తలు చాగలమర్రి రామకృష్ణుడు, చాగలమర్రి రమణ, తుపాకుల ప్రసాద్, తుపాకుల సుధాకర్, పోలం శేఖర్, కోవెలకుంట్ల ఆజాం, సూలం వెంకటేశ్వర్లు, ముల్ల మాలి, ముల్ల మొహమ్మద్ గౌస్, ద్వారాశి శ్రీను, కందుకూరి భాస్కర్, రేవనూరు పెద్ద హుస్సేన్‌సా, మర్రి చిన్న మద్దిలేటి, మర్రి మదన్ గోపాల్, మర్రి మద్దయ్య, షేక్ అబ్బాష్, ఈడిగ రామాంజనేయులు, చాకలి ఆంజనేయులు, చాకలి ఈశ్వరయ్య, చాకలి నరసింహుడు, పెద్ద వలి, చాగలమర్రి హుస్సేనప్ప, డొల్లు జంగమయ్య, డోళ్లు గోపాల్ తదితర 50 కుటుంబాలు బనగానపల్లె తెలుగుదేశం పార్టీలో జరిగిన చేరికల కార్యక్రమంలో వైసీపీ ని వీడి టీడీపీలో చేరారు తదితర వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే అది ఒక్క బీసీ జనార్ధన్ రెడ్డి గారితోనే సాధ్యమని అందుకనే వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరటం జరిగింది అని తెలిపారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని, బనగానపల్లె శాషణ సభ్యులుగా



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యేబిసి

బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయంమని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి సాధ్యమని, మనం అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకుందాం అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

## కర్నూలుకు తాగునీటి సమస్య లేకుండా చేస్తా: టీజీ భరత్

(మొదటి పేజి తరువాయి)

చేతకాలేదని మండిపడ్డారు. ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికతో తన తండ్రి టీజీ వెంకటేష్ సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మించారని గుర్తు చేశారు. ఆ తరువాత 2014 ఎన్నికలకు ముందు చెక్‌డ్యామ్ నిర్మించేందుకు టీజీ వెంకటేష్ జీవో తీసుక వచ్చారని, అయితే ఆయన ఓడిపోయిన తర్వాత ఆ జీవోను పక్కన పడేశారన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటిని ఎలా నిల్వ చేసుకోవాలో ఈ నాయకులకు కనీస అవగాహన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రస్తుతం ప్రజలు నీటి కోసం కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. తాను గెలిచి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో కర్నూలులో తాగునీటి సమస్యే లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరికీ తమ సైకిల్ గుర్తు మాత్రమే కనిపించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సైకిల్ యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఈ యాత్రలో భాగంగా ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసు కుంటున్నామన్నారు. ప్రతిఒక్కరూ ఈ ప్రభుత్వం ఎప్పుడు వెళ్లిపోతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రజలందరికీ మేలు చేస్తామన్నారు. కులమత రాజకీయాలు చేయడం తప్పవారికి వేరే మార్గం లేదని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలను ఐదేళ్ల లో అమలు చేసి కర్నూలు ప్రజలకు 20ఏళ్ల అభివృద్ధి అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సైకిల్ భరోసా యాత్ర సాయి బాబా టాకీస్ వద్ద ప్రారంభమై జిల్లా కోర్టు, కొత్తపేట, రైతు బజార్, అంబినిబు పిండిగిరీన, ఎన్ ఆర్‌పేట నాయుడు అపార్ట్‌మెంట్స్, ప్రకాష్‌నగర్, రోజావీధి, ధర్మాపేట మీదు మౌర్య ఇన్ కాం ప్లెక్స్ చేరుకుంది.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, వార్డు ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం | 01 ఏప్రిల్ 2024

### చంద్రన్న ప్రజాగళం యాత్రకు

# కలిసిరాని మిత్రపక్షాలు

- ★ మెరిసి కనిపించని జనసైనికులు
- ★ సభలో వికసించని కమలం
- ★ రూటు మార్చనున్న ఎమ్మిగనూరు కాపులు
- ★ ఇప్పటికే మహిళా నేత బుట్టా చెంతకు..!



చంద్రన్న సభలో కనిపించని జనసేన. బాజాపా జెండాలు

**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో ఏమో ఎన్‌డిఏ కూటమి అంటారు.. జనసేన.. బాజాపాతో జతకట్టిన చంద్రబాబు మిత్ర పక్షాల మద్దతు కావాలి అంటూ ఉంటే.. అందుకు బిన్నంగా ఎమ్మిగనూరు అభ్యర్థి బివి జయనాగేశ్వరరెడ్డి ఆలోచనలు ఉన్నాయా అంటే అవుననే భావన రాజకీయ విశ్లేషకుల్లో కొట్టొచ్చినట్టు నమ్మేలా ఉంది.. ఆదివారం ఎమ్మిగనూరుకు ప్రజాగళం యాత్రకు వచ్చిన తెదేపా జాతీయనేత నారా చంద్రబాబునాయుడు హాజరు అయ్యారు.. సరిగ్గా 12 గంటల ఐదు నిమిషాలకు హెలిప్యాడ్ చేరుకున్నారు.. అక్కడ జిల్లా అద్యక్షులు బిటి నాయుడు, తెదేపా అభ్యర్థి బివి జయనాగేశ్వరరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాత్రం కలిసి సభాప్రాంగణం వరకు కలిసి వచ్చారు.. కాన్వాయి వెంట పచ్చ జెండాలు తప్ప మిత్రపక్షాలు కలిసినట్టు కనిపించలేదు.. అయితే అన్నమయ్య కూడలి దాటాక ఓ 200 మీటర్లలో జన సైనికులు జెండాలు అలా మెరిసి మాయం అయ్యాయి. అయితే తేరుబజారు సభా ప్రాంగణంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు మాత్రమే ఒకటి రెండు జెండాలు పట్టుకున్నారు.

అక్కడికి అక్కడే జెండాలు మోసిన సైనికులు కనుమరుగు అయ్యారు. అది ఓ తెలుగుతమ్ముడు ఆడిన హైడ్రామాగా చర్చించుకుంటున్నారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రేఖాగౌడు, మరో నేత చల్లావరుణ్‌లను అసలు పట్టించుకోవడం లేదని సమాచారం.. ఇది పార్టీ కార్యకర్తలకు నియోజకవర్గ నేతలకు, పవన్‌కళ్యాన్ అభిమానులకు మింగుడు పడటం లేదు.. ఏకంగా చల్లావరుణ్ ఎమ్మిగనూరు బరిలో ఎన్‌డిఏ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారంటూ పార్టీలో చర్చ జరుగుతుంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న కాపు నేతలకు ఈ వ్యవహారశైలి మింగుడు పడటం లేదనే చెప్పాలి.. ఇప్పటికే బివి కుటుంభాన్ని అంటగట్టుకున్న మిలటరీ కాలనీ మహిళా నేత గోకారమ్మ (కాపుబిడ్డ) వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక చెంతకు చేరింది.. అలాగే గోనెగండ్ల మండలంలో ఉన్న కాపులు, నందవరం మండలం నాగులదిన్నె, దర్మాపురంలో ఉన్న కాపులు, ఏనుగుబాల నుండి కూడా రేణుకమ్మతో కలిసి నడవడానికి సిద్ధం అవుతున్నారు. దాదాపు నియోజకవర్గంలో 6000 ఓటు బ్యాంకు ఉన్న కాపుల రూటు మార్చే పరిస్థితి నెలకుంటుంది.. ఇటు జనసైనికులు, కమలనాథులు గత ఎన్నికల్లో సాదించిన ఓట్లు దాదాపు 5500 వారి మద్దతు ఎందుకు వద్దుఅనుకుంటున్నారన్నది అన్నది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలింది.. ఇదిలా ఉండగా ఎమ్మిగనూరు చంద్రబాబు వస్తున్నా కూడా ఎక్కడాను కమలం వికసించలేదు.. ఇక్కడ బలంగా ఉన్న కమల ధలం కూడా దూరంగా ఉండటంతో ఎమ్మిగనూరులో ఎన్‌డిఏ కూటమి ఉందా.. తెదేపా ఒక్కటే ముందుకు పోతుందా అన్నది రాజకీయ విశ్లేషకులను తలలు పట్టుకునేలా చేసింది ప్రజాగళం సభ.. చంద్రన్న రాకతో ఎన్‌డిఏ కూటమిలో విభేదాలు కనిపించాయి. అంతేకాక గోనెగండ్ల మండలం, ఎమ్మిగనూరు పట్టణంలో కోట్ల వర్గం బలంగా ఉండేది. గోనెగండ్ల మాజీ ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలు అంతా వైకాపా తీర్థం నేరుగా జగనన్న సమక్షంతో శుక్రవారం పుచ్చుకున్నారు. బివి కి మద్దతు ఇచ్చెదే లేదని వైకాపాలో చేరిపోయ్యారు. బివి గట్టెక్కాలంటే ఈ ఎన్నికల్లో కష్టంగానే కనిపిస్తుంది..

## మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు



మహానంది క్షేత్రంలో జడ్జికి జ్ఞాపిక అందజేస్తున్న ఏఈఓ

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కంచెర్ల సురేష్‌రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆదివారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో సహాయ కార్యనిర్వహణ అధికారి మధు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా అధికారులు శేష వస్త్రం, జ్ఞాపికతో సత్కరించారు. వీరి వెంట నంద్యాల జడ్జిలు ఉన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### – జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్



పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. ఆదివారం కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ, వామశముద్రం, తడకనపల్లె, దూపాడు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రూరల్ సర్కిల్ సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉలిందకొండ ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ అధికారుల ద్వారానే పింఛన్ల పంపిణీ

- ◆ మండలంలో 325 మంది వాలంటీర్ల సేవలు నిలిపివేత
- ◆ వాలంటీర్ల వద్ద ఉన్న ప్రభుత్వ ఉపకరణాలను సరెండర్ చేయాలని ఆదేశం
- ◆ ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులకు వాలంటీర్లు దూరం
- ◆ ఎంపీడీఓ ఎం.రఘునాథగుప్తా ఆదేశాలు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో మండలంలోని 23 సచివాలయాల్లో పనిచేస్తున్న 325 మంది వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ నగదును పంపిణీ చేయవద్దని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు అందాయని ఎంపీడీఓ ఎన్.రఘునాథగుప్త తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని అన్ని సచివాలయల్లో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు, సంక్షేమ సహాయకులు, మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ ఇతర ప్రభుత్వ పథకాల పంపిణీ వలంటీర్లతో చేయించరాదని ఆదేశాలు అందాయన్నారు. వలంటీర్లు అందరినీ కూడా ఎన్నికల విధుల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ఎలాంటి పథకాలు, పింఛన్, నగదు పంపిణీ చేయకూడదన్నారు. వలంటీర్ల వద్ద ఉన్న ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్లు, డివైజ్‌లు, సిమ్ ఇతర ప్రభుత్వ ఉపకరణాలు అన్నింటినీ కూడా స్వాధీనం పరుచుకుని వాటిని కార్యాలయంలో అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశలు వచ్చేంతవరకు లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సంక్షేమ సహాయకులు, మహిళా పోలీసులతో పాటు ఇతర సచివాలయ సిబ్బంది అందరూ కలిసి పింఛన్ల పంపిణీ చేపట్టాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బిసిల అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం : మాండ్ర

### – వైసీపీ నుంచి టీడీపీలోకి 100 కుటుంబాలు చేరిక



మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** బిసి కులాలకు చెందిన వ్యక్తులు అన్ని విధాలా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని శివపురం గ్రామంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచు యర్రం చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మాండ్ర శివానందరెడ్డి సమక్ష్యంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడంతో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం భారీ ర్యాలీగా పర్యటించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం బిసిలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదరణ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో దాదాపు 74 మంది బిసిలు హత్యకు గురైతే ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో అనేక రకాల హామీలు ఇచ్చి ఏ ఒక్కటి పూర్తి చేయలేదని అన్నారు. కార్పోరేషన్ నిధులను సైతం రద్దు చేసి బిసిలు ఎదగకుండా అణిచివేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బిసిలను అభివృద్ధి చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు. ఒక సాధారణ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా నిలబెట్టిందన్నారు. స్థానికుడు నిత్యం ప్రజల మధ్యనే జయసూర్య అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. వైసీపీ నాన్ లోకల్ వ్యక్తికి డబ్బుల కట్టలు తీసుకుని నందికొట్కూరు టిక్కెట్టు అమ్మినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయసూర్యను గెలిపించాలని కోరారు. కొత్తపల్లి మండలంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు తెచ్చి మెట్ట పొలాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. మోసపూరితంగా అధికారం చేపట్టిన వైఎస్సార్ ప్రభుత్వంను గద్దె దించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, లక్ష్మన్న, సుబ్బరాయుడు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధైర్యముంటే ప్రజల్లోకి రా...

- కోట్ల కుటుంబం ఆశించేది మీ ప్రేమ, ఆప్యాయతలే
- నాయకులకు పైసలిచ్చి కట్టడి చేయడం కాదు
- మా హయాంలో మారుమూల గ్రామాలకు రోడ్లు వేస్తే వాటిపై బుగ్గన తారువేశారంతే
- డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



బోయిన్‌చెరువుపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** నాయకులకు పైసలిచ్చి వారిని కట్టడి చేయడం కాదు, ధైర్యముంటే ప్రజాక్షేత్రంలోకి రావాలని, కోట్ల కుటుంబం ఆశించేది ప్రజలు చూపే ప్రేమ, ఆప్యాయతలేనని, గతంలో మారుమూల గ్రామాలకు సైతం మేము రోడ్లు వేస్తే, వాటిపై మంత్రి బుగ్గన తారువేసి నేడు రోడ్లు వేశామనడం హాస్యస్పదంగా ఉందని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మునిమడుగు, అలేబాద్, అలేబాద్‌తాండ, బోయిన్‌చెరువుపల్లె, నేరేడుచెర్ల గ్రామాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే బోయిన్‌చెరువుపల్లె గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మొదటిసారిగా కోట్లతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో కోట్ల మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎవ్వరు కూడా ఆవేశాలకు వెళ్ళకూడదని, ఎవ్వరో ఏదో మాట్లాడిన మాటలకు మీరు ఏమాత్రం స్పందించకూడదని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అలాగే జరగబోయే ఎన్నికలు నీతికి, నిజాయితీకి జరిగే యుద్ధమని, రాష్ట్ర ప్రజలను రాక్షస పాలన నుండి కాపాడుకునేందుకు ఎంతో మంచి అవకాశం రాబోతుందని, కావున ప్రజలు వైకాపను ఓడించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. మునిముడుగులో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు, అలేబాదులో కురువులకు కళ్యాణమండపం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో పిల్లల భవిష్యత్తు, ప్రశాంతతే ముఖ్యమని, ఏ కులానికి అన్యాయం జరిగినా నేను ముందుంటానని, కోట్ల కుటుంబం కార్యకర్తలకు అన్యాయం జరగనివ్వనని, మీరు మనసారా దీవిస్తే గెలుపు మనదేనని, మా కోట్ల ఇంటి తలుపులు మీ కోసం ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఆర్‌ఈ.నాగరాజు, తొప్పెల శ్రీనివాసులు, అలేబాద్ పరమేష్, మల్లికార్జున, టిఈ.కేశన్నగౌడ్, చంద్రపల్లి ఆచారి, మాధవస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, బోయిన్‌చెరువుపల్లె కాంతారావు, శ్రీరాములు, కృష్ణయ్య, ఎంకె.దామోదర్, ఎంకె.శేఖర్, రామకృష్ణ, మెట్టుపల్లి సుదర్శన్, బాలకంబయ్య, రాచర్ల రజనీ, చిన్నరాందాసు, మదుశేఖర్, రమేష్‌గౌడ్, కోదండరామయ్యయాదవ్, సందీప్, అలేబాద్ గోపినాయక్, సాలమ్మ, ఘనమద్దయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.